# TTC 42 రోజుల ట్రైనింగ్ కోర్సు కి సంబంధించిన సందేహాలకు సమాధానాలు

## ITI చదివిన అందరూ ఈ ట్రైనింగ్ కోర్సు చేయడానికి అర్హులా?

**ITI చదివిన అందరూ ఈ ట్రైనింగ్ కోర్సు చేయడానికి అర్హులు కాదు**. కేవలం సంబంధిత ట్రేడ్ లో ITI చేసిన వారు మాత్రమే ఈ ట్రైనింగ్ చేయడానికి అర్హులు.

## దరఖాస్తు మరియు విద్యార్హత సర్టిఫికేట్లను ఎక్కడ సబ్మిట్ చేయాలి?

పరీక్ష కేంద్రం ఏ జిల్లా ఎంచుకున్నారో ఆ జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో మాత్రమే సబ్మిట్ చేయవలెను.

## అప్లికేషన్ తో పాటు ఏ ఏ సర్టిఫికేట్ లను జతపరచాలి?

పదవ తరగతి సర్టిఫికేట్ మరియు టెక్నికల్ కోర్సుకి సంబంధించిన సర్టిఫికేట్ లు జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో సబ్మిట్ చేయవలెను.

## వేరే రాష్ట్రం లో చదివిన వాళ్ళు ఈ ట్రైనింగ్ కి అప్లై చేసుకోవడానికి ముందుగా పర్మిషన్ తీసుకోవాలా?

ఖచ్చితంగా తీసుకోవాలి.

## వేరే రాష్ట్రం లో చదివిన వాళ్ళు ఈ ట్రైనింగ్ కి అప్లై చేసుకోవడానికి పర్మిషన్ కోసం ఎలా అప్లై చేయాలి?

విద్యార్థి యొక్క **SSC**, **TCC** లోయర్, **TCC** హైయర్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు మరియు మీ అభ్యర్ధనను ఒక లెటర్ రూపంలో వ్రాసి అన్నిటినీ స్కాన్ చేసి **dir_govexams@yahoo.com** అనే ఈ-మెయిల్ కి మెయిల్ చేసినట్లు అయితే పర్మిషన్ లెటర్ మీరు పంపిన మెయిల్ కే పంపడం జరుగుతుంది. మీరు వ్రాసే లెటర్ లో మీరు ఏ జిల్లాలో ఈ కోర్సు చేయాలి అనుకుంటున్నారో తప్పకుండా వ్రాయాలి. పర్మిషన్ లెటర్ కోసం దూర ప్రాంతాలనుండి మంగళగిరి లోని ఈ కార్యాలయమునకు రానవసరం లేదు.

## ఒరిజినల్ సర్టిఫికేట్ లు తీసుకెళ్ళాలా?

ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకెళ్లవలెను. ఒరిజినల్ సర్టిఫికేట్లు చూసిన తరువాత మాత్రమే జిరాక్స్ కాపీలు జిల్లా విద్యా శాఖాధికారి వారు తీసుకుంటారు.

**వయసు తక్కువ అయిన వారికి ఏమయినా ఏజ్ కండోనేషన్ ఉంటుందా?**

ఈ కోర్సు కి ఏజ్ కండోనేషన్ ఏమి ఉండదు. ఖచ్చితం గా 18 సంవత్సరాలు నిండి ఉండాలి మరియు 45 సంవత్సరాలు దాటకూడదు.

**కోర్సు చేసే విద్యార్థులు ఉండటానికి ప్రభుత్వం వారు వసతి ఏమయినా ఏర్పాటుచేస్తారా?**

విద్యార్థులు ఉండటానికి వసతి ఏమి ఏర్పాటు చేయరు. ఎవరి వసతి వారే చూసుకొనవలెను.

**కోర్సు చేసే వాళ్ళకి ప్రభుత్వం వారు భోజన వసతి ఏమయినా ఏర్పాటుచేస్తారా?**

భోజన వసతి ఏమి ఏర్పాటు చేయరు. ఎవరి భోజన వసతి వారే ఏర్పాటు చేసుకొనవలెను.

**తరగతులు ఎప్పుడు ప్రారంభం అవుతాయి?**

మే నెల 1 వ తారీఖు నుండే ప్రారంభం అవుతాయి.

**42 రోజులూ తరగతులకు తప్పకుండా హాజరు అవ్వాలా?**

తప్పకుండా హాజరు అవ్వాలి. హాజరు తక్కువ అయిన వారిని పరీక్షకు అనుమతించరు.

**ట్రైనింగ్ సెంటర్ ఎక్కడ ఉంటుంది?**

ట్రైనింగ్ సెంటర్ ఎక్కడ అనేది సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారు మాత్రమే నిర్ణయిస్తారు. కావున జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో తెలుసుకొనవలెను.

ట్రైనింగ్ కి సంబంధించి పూర్తి వివరాలు సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో తెలుసుకొనవలెను.